ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు



బుక్కపట్నంలో ఓ మహిళకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

• ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీ ధర్‌రెడ్డి అన్నారు. బుక్కపట్నం బైపాస్ ప్రాంతం, ఎస్సీ కాలనీలో మంగళవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా జరిగిన లబ్ధిని వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం జగన్.. గడచిన నాలుగున్నర సంవత్సరాల్లో పూర్తిగా అమలు చేశారన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ జగనన్నకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ కరుణాకర్, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎస్‌ఐ నరసింహుడు, ఏపీడీ రఘునాథరెడ్డి, ట్రాన్స్‌కో ఎఈ నారాయణస్వామి నాయక్, సొసైటీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, మాజీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పార్వతి, ఎంపీటీసీ పద్మావతి, జిల్లా నాయిబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాల్యవంతం మారుతి, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటచౌదరి, కో–ఆప్షన్ సభ్యుడు యూసఫ్, మండల మైనార్టీ కమిటీ అధ్యక్షుడు కదీర్, పతంజలి,గ్రామ కమిటీ అధ్యక్షుడు తల్లం మల్లికార్జున, కందుకూరి ఓబిలేసు, సచివాలయ కన్వీనర్ నాగభూషణ, రంగారెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కళావతమ్మ, మహిళా నాయకురాలు, తిరుపాలమ్మ, పెయింట్ వెంకటేష్,చిత్రా నారాయణస్వామి పాల్గొన్నారు.

ప్రజల ఆశీస్సులే జగనన్నకు బలం

• ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి: ప్రజల ఆదరాభిమానాలు, ఆశీస్సులే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బలమని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. సమస్యలు తెలుసుకున్నారు. పింఛన్లు రాలేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అర్హులకు పింఛన్లు మంజూరుకు చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశమయ్యారు. జేజేవై కింద రూ.2 లక్షలు మంజూరైనా పనులు ఎందుకు ప్రారంభించలేదని అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో 31 మందికి కొత్తగా పింఛన్ల మంజూరుకు అప్‌లోడ్ చేసినట్లు సిబ్బంది ఎమ్మెల్యేకు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ సీఎం జగనన్న నెరవేర్చారన్నారు. జగనన్న ప్రభుత్వం సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందజేస్తోందన్నారు. ప్రజా సమస్యలు తమకు తెలుసునని, వాటిని ఎలా తీర్చాలో కూడా తెలుసునన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులకు ప్రజల్లో విలువలేదన్నారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. చిన్న చిన్న సమస్యలున్నా పరిష్కరించాలని సూచించారు. ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీపీ బగ్గిరి త్రివేణి, పంచాయతీ రాజ్ డీఈ లోకన్న, తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపీడీఓ సౌజన్యకుమారి, ఎస్‌ఐ టీవీ శ్రీహర్ష, సింగిల్ విండో అధ్యక్షుడు చల్లా శ్రీరాములు, సర్పంచు గుజ్జల రమాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు సుజాత, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి, నాయకులు చల్లా క్రిష్ణా, గుజ్జల ముసలయ్య, నారాయణస్వామి పాల్గొన్నారు.



వృద్ధురాలి సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం



గోవిందువారిపల్లిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్ధారెడ్డి

• ఎమ్మెల్యే డాక్టర్ సిద్ధారెడ్డి

తనకల్లు: ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోవిందువారిపల్లి, సీబీ కాలనీ, కొక్కంటిక్రాస్‌లో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటా తిరుగుతూ అర్హులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని గోవిందువారిపల్లి, సీబీ కాలనీవాసులు కోరారు. వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఏఈ శ్రీకాంత్‌కు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో బడుగు, బలహీన వర్గాలకు అన్ని రకాల న్యాయం జరుగుతోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నాలుగేళ్లలో నెరవేర్చారన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులకు అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలను ఇంటి వద్దనే అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల్లో జగనన్నకు వస్తున్న ఆదరణను చూసి చంద్రబాబుకు మతి తప్పిందన్నారు. ఎల్లో మీడియా ద్వారా ప్రభుత్వంపై అసత్య ఆరోపణలను చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పూల నరసింహులు, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అరుణ, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు తబ్రేజ్, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, ఎంపీటీసీ హిమధర్‌రెడ్డి, అగ్రి బోర్డు అధ్యక్షుడు కొండా మల్లికార్జున, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామ్‌దేశాయ్, నాయకులు శ్రీనివాసులనాయుడు, పోలం సిద్దారెడ్డి, బాబా, నీలకంఠారెడ్డి, నాగభూషణరెడ్డి, అశోక్‌రెడ్డి, తాహీర్, శ్రీరాములు, పూల శీనా, శంకర్, కొండ్ల సుధాకర్, మురళీ, శంకర్‌రెడ్డి, ఇటుక వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఉపాధిహామీ కూలీ మృతి

ఎన్పీకుంట: గుండెపోటుతో ఉపాధిహామీ కూలీ మృతి చెందాడు. రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన పి.సాంబశివ (55) మంగళవారం ఉదయం పాతకుంటలో పూడికతీత పనులకు వెళ్లాడు. అరగంటపాటు పనిచేసిన అనంతరం కుప్పకూలడంతో తోటి కూలీలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఆర్థిక సాయం అందజేత



రమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే సతీమణి సుప్రియ

తాడిమర్రి: ఇటీవల మృతి చెందిన కునుకుంట్ల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త కంసలి రామచంద్ర ఆచారి కుటుంబానికి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ అండగా నిలిచారు. మృతుడు కుమారుడు వెంకటేశు, కుటుంబ సభ్యులను మంగళవారం తన ఇంటికి పిలిపించి రూ.25వేల ఆర్థిక సాయం అందించారు.

ముదిగుబ్బ: ఇటీవల బైక్ ప్రమాదంలో మృతి చెందిన నాగారెడ్డిపల్లికి చెందిన రమేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే సతీమణి కేతిరెడ్డి సుప్రియ ఆదుకున్నారు. ఈమేరకు రమేష్ తండ్రి ప్రసాద్‌కు మంగళవారం రూ. 20 వేల రూపాయలను ఆర్థిక సాయం చేశారు.

మెనూ ప్రకారం భోజనం

బత్తలపల్లి: విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఈఓ చాముండేశ్వరి ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. వేల్పుమడుగులోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేశారు.

నేడు బండ్లపల్లిలో గడప గడపకూ....

తలుపుల: బండ్లపల్లి పంచాయతీలోని బీసీ కాలనీలో బుధవారం ఎమ్మెల్యే డా.పి.వి సిద్దారెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎంపీపీ రఫీనాయక్, మధుసూదన్ రెడ్డి తెలిపారు.

ధర్మవరం రూరల్: రావులచెరువులో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు గుర్రం శ్రీనివాసరెడ్డి మంగళవారం తెలిపారు.

పసుపు కొమ్ములతో వాసవీమాతకు అలంకరణ



ధర్మవరం అర్బన్: ఆషాఢమాసం సందర్భంగా శ్రీ కన్యకాపరమేశ్వరిదేవి మంగళవారం పసుపు కొమ్ముల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో మూలవిరాట్‌ను సుమారు 300 కేజీల పసుపు కొమ్ములతో అలంకరించారు.

ఆలయ భూములను కాపాడండి

ఓడీ చెరువు: ఇనగలూరు గ్రామం గాజుకుంటపల్లి వద్ద ఉన్న వరదరాజుల స్వామి ఆలయ భూములను కాపాడాలని దాత కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం తహసీల్దార్ రామనాథరెడ్డికి వినతి పత్రం అందచేశారు. వినతిపత్రం సమర్పణలో మాజీ సర్పంచు ఇద్దే ఈశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రవీంద్రరెడ్డి, రఘునాథరెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

• జూనియన్ లైన్‌మెన్‌కు రూ.3 లక్షల ఆర్థిక సాయం

ధర్మవరం రూరల్: విధి నిర్వహణలో విద్యుదాఘాతానికి గురై ఎడమ చేతిని కోల్పోయిన జూనియర్ లైన్‌మెన్ అంజినాయక్‌కు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అండగా నిలిచారు. మంగళవారం నేలకోట తండాకు వెళ్లి రూ.3 లక్షల ఆర్థికసాయం అందజేశారు. ఏలుకుంట్ల క్లస్టర్ పరిధిలోని సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఈయన నెల రోజుల క్రితం బిల్వంపల్లిలో కరెంటు మోటర్ మరమ్మతులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురైన విషయం తెలిసిందే. బాధితుడిని హైదరాబాద్‌కు తరలించగా వైద్యులు అతని ఎడమ చేతిని తొలగించారు. ఆయన పరిస్థితి చూసి చలించిపోయిన ఎమ్మెల్యే రూ.3 లక్షల మేర ఆర్థిక సాయం చేశారు. సర్పంచ్ ఓబిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రవీనాయక్, వెంకటేష్ నాయక్, హరి నాయక్, విశ్రాంత్‌నాయ్, బిల్వంపల్లి హరి తదితరులు పాల్గొన్నారు.



అంజినాయక్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

జగనన్న సురక్షను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



బత్తలపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ తిప్పేనాయక్

కదిరి టౌన్: వచ్చే నెల 1 నుంచి ప్రారంభించే జగనన్న సురక్ష కార్యక్రమంపై కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి మంగళవారం అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సచివాలయాల ఉద్యోగులు, సిబ్బంది, వలంటీర్లు ప్రతి గడపను సందర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ పరికి సాధిక్ నజీమున్నీషా, వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు,గృహసారథులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ప్రతి గడపను సందర్శించి వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు కావాల్సిన డ్యాకుమెంట్లు సేకరించి రిజిస్ట్రేషన్ చేయాలని ధర్మవరం ఆర్డీఓ తిప్పేనాయక్ సూచించారు. మండల కేంద్రంలో వలంటీర్లు చేపట్టిన జగనన్న సురక్ష సర్వేను తహసీల్దార్ యుగేశ్వరిదేవితో కలిసి మంగళవారం ఆయన తనిఖీ నిర్వహించారు.

నల్లమాడ: వేళ్లమద్ది గ్రామ సచివాలయ పరిధిలో 'జగనన్న సురక్ష' కార్యక్రమంపై చేపట్టిన సర్వేను మంగళవారం ఎంపీడీఓ కొండన్న తనిఖీ చేశారు.

పుట్టపర్తి టౌన్: తలమర్ల, మీర్జాపురం, మైలసముద్రం, కొడపగానిపల్లి సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంపై వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి మంగళవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంపీపీ గాయిత్రి, కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, సచివాలయాల ఇన్‌చార్జ్ సాంబశివారెడ్డి, ఎమ్ఎల్‌ఓ ప్రవీన్ పాల్గొన్నారు.

కదిరి అర్బన్: పట్నం ప్రాంతంలో జరుగుతున్న జగనన్న సురక్ష పథకం సర్వేను మంగళవారం ఎంపీడీఓ అంజనప్ప, గ్రామ సర్పంచ్ చలపతినాయక్ పరిశీలించారు. సంక్షేమ పథకాలు అందని వారుంటే గుర్తించాలని వలంటీర్లకు సూచించారు.

అమడగూరు: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వచ్చేనెల 1నుంచి సర్టిఫికెట్ల పంపిణీ చేపడుతున్నట్లు ఎంపీడీఓ మునెప్ప తెలిపారు. చీకిరేవులిపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమ నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించి వలంటీర్లుక సూచనలు చేశారు.

సంక్షేమ పథకాలతో పేదలకు భరోసా



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న వెంకటకృష్ణా రెడ్డి

తాడిమర్రి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాలకు భరోసా కల్పిస్తున్నాయని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డితో కలిసి తాడిమర్రిలో గుడ్‌మార్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ముంగిటకు వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అమలు చేసిన నవరత్నాల పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆరవేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ రెడ్డి, ఉపసర్పంచు తాడిమర్రి రమణారెడ్డి, మల్లప్ప గారి మాధవ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు బాబా ఫకృద్దీన్, సల్లాపురం బాల రమణారెడ్డి, బీసాని లక్ష్మన్న, కె.విశ్వనాథ్ పాల్గొన్నారు.

కారు బోల్తా

కనగానపల్లి: బెంగళూరు నుంచి అనంతపురం వెళ్తున్న కారు మంగళవారం మామిళ్లపల్లి సమీపంలో జాతీయ రహదారిపై అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా బయటపడ్డారు.

'అధికారంలో ఉన్నన్నాళ్లూ దోచుకున్నారు'

రామగిరి: టీడీపీ అధికారంలో ఉండగా దోచుకుతిన్నారు.. అప్పట్లోనే ఎల్ఈడీ బల్బుల కుంభకోణం జరిగిందన్న విషయం గుర్తు చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్, సింగిల్ విండో ప్రెసిడెంట్ ముత్యాలు, సర్పంచ్ సరస్వతి అన్నారు. సర్పంచ్ చెక్ పవర్‌ను రద్దు చేసినా గ్రామంలో వీధిలైట్లు, తాగునీరు, అన్ని సౌకర్యాలూ కల్పించామన్నారు. పేరూరులో టీడీపీ చేపట్టిన భవిష్యత్‌కు భరోసా పేరుతో చేపట్టిన బస్సు యాత్రలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లనుకూడా వేయలేకపోయారని విమర్శించడం సరికాదన్నారు. దీనిపై వైఎస్సార్‌సీపీ నాయకులు రామగిరిలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోనే ఏకైక పేరూరు సర్పంచును ఎన్నో ఇబ్బందులకు గురిచేసినా గ్రామంలో ఎలాంటి సమస్య రాకుండా పరిష్కారం చేసినట్లు తెలిపారు. పేరూరు డ్యాంకు వైఎస్సార్‌సీపీ హయాంలోనే హంద్రీనీవా నీరు తెచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని విమర్శిస్తే మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. జనార్దన్, వెంకటరెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినికి న్యాయం

కదిరి అర్బన్: టెన్త్ పరీక్షల రీ కౌంటింగ్‌లో టెన్త్ విద్యార్థినికి న్యాయం జరిగింది. ఎన్జీఓ కాలనీకి చెందిన కీర్తన పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో టెన్త్ చదివి పరీక్షలు రాసింది. తెలుగులో 100, ఇంగ్లిష్‌లో 96, గణితంలో 95, సైన్స్‌లో 98, సోషియల్‌లో 97 మార్కులు వచ్చాయి. హిందీలో 47 మార్కులే వచ్చాయి. దీంతో రీకౌంటిగ్‌కు దరఖాస్తు చేశారు. రీకౌంటింగ్ చేయగా హిందీలో 97 వచ్చినట్లు గుర్తించారు. పొరపాటును గుర్తించి సరిదిద్దిన మార్కుల జాబితా పంపించారు. ఆ మేరకు కీర్తనకు 600 మార్కులకు గాను 585 మార్కులు వచ్చాయి.

ఎమ్మార్పీఎస్ కమిటీ ఎంపిక

తనకల్లు: ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని మంగళవారం ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా ఆనంద్, గౌరవాధ్యక్షుడిగా నగేష్, ఉపాధ్యక్షుడిగా ప్రసాద్, కన్వీనర్‌గా అభిలాష్, ప్రధాన కార్యదర్శిగా ఈశ్వర్, కార్యదర్శిగా అనిల్‌కుమార్‌ను ఎంపిక చేశారు.

దోబీ ఘాట్‌కు మోక్షం

గాండ్లపెంట: మండల కేంద్రానికి సమీపంలో దోబీఘాట్ ఏర్పాటు చేయగా మోటర్ మరమ్మతులకు గురైంది. వైఎస్సార్‌సీపీ నాయకులు పాలెం సుధాకర్ స్పందించి కొత్త పైపులైన్‌తో పాటు మోటరు ఏర్పాటు చేయించి మంగళవారం ధోబీఘూట్‌కు నీటిని వదిలారు. పోరెడ్డిచంద్రశేఖర రెడ్డి, నరసింహగౌడ్, ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, మాజీ సర్పంచ్ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

పుట్టపర్తి టౌన్: గురు పౌర్ణమిని పురస్కరించుకొని అరుణాచలేశ్వర దర్శనార్థం జూలై 2నుంచి పుట్టపర్తి డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఇనయతులా తెలిపారు. వివరాలకు 9959225857 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఆలయానికి విరాళం

బత్తలపల్లి: బత్తలపల్లి ఎస్సీ కాలనీలో అంకాలమ్మ ఆలయ గోపుర నిర్మాణానికి బత్తలపల్లి ఉప సర్పంచు కోటి గోపీనాథ్ రూ.50 వేల విరాళం ప్రకటించారు. ఆ మొత్తాన్ని మంగళవారం ఆలయ అర్చకులు నరసింహులుకు అందజేశారు.

ఉపాధి కింద పండ్లతోటల సాగు

ఎన్పీకుంట: 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ కింద మండలంలో 25 మంది చిన్న, సన్న కారు రైతులను గుర్తించినట్లు ఎంపీడీఓ ఆదినారాయణ, ఏపీఓ చంద్రశేఖర్ తెలిపారు. 74 ఎకరాలలో ఉద్యాన పంటలు సాగు చేయిస్తామన్నారు.

విద్యార్థి అదృశ్యంపై ఫిర్యాదు



శింగారపు అనిల్

ఓడీ చెరువు: తన కుమారుడు అదృశ్యమైనట్లు గౌరాపురంకు చెందిన శింగారపు శంకర్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన కుమారుడు శింగారపు అనిల్ ఇంటర్ రెండో ఏడాది చదువుతున్నాడని, బస్ పాస్ కోసం సోమవారం కదిరికి వెళ్లి తిరిగి రాలేదని పేర్కొన్నాడు. ఆచూకీ తెలిసిన వారు 9490114572, 7702393723 కాల్ చేయాలని ఎస్‌ఐ గోపి సూచించారు.

సంక్షిప్త సమాచారం

తల్లిదండ్రుల పర్యవేక్షణ ముఖ్యం

ఓడీ చెరువు: ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ముఖ్యమని సర్పంచు వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డి అన్నారు. గొనిపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలను పర్యవేక్షించాలన్నారు. అప్పుడే ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తారని అన్నారు. ఎంపీటీసీ లక్ష్మిదేవి,తల్లిదండ్రులు కేశవ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలంలోని 10 ఉన్నత పాఠశాలల్లో ఆయా పాఠశాల హెచ్‌ఎంల అధ్యక్షతన మంగళవారం పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎంలు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ విద్యాభివృద్ధికి 15 పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పాఠశాలల నిర్వహణపై తల్లిదండ్రుల కమిటీలు పర్యవేక్షిస్తుండాలన్నారు.

ఎంపీని కలిసిన బత్తల హరిప్రసాద్



కదిరి అర్బన్: రాజంపేటలోని కేతరాజుపల్లిలో ఎంపీ మిథున్ రెడ్డిని మంగళవారం కదిరికి చెందిన వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్, సీనియర్ నాయకుడు డాక్టర్ బత్తల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు.

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి

ధర్మవరం అర్బన్: బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ శ్రీనివాసులు సూచించారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ముస్లిం, హిందూ మత పెద్దలు, న్యాయవాదులతో ఆయన శాంతి సమావేశం నిర్వహించారు. గో వధ చట్టరీత్యా నేరమని, ఎవరూ గోవులను చంపకూడదని సూచించారు. వన్‌టౌన్, టౌన్ సీఐలు సుబ్రమణ్యం, రాజా పాల్గొన్నారు.

ఎన్పీకుంట: బక్రీద్ పండుగను ముస్లింలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ సద్గురుడు, తహసీల్దార్ నరేంద్రకుమార్ సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ముస్లిం, హిందూ మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు.

తలుపుల: ఎస్‌ఐ మగ్బుల్ బాషా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో హిందూ, ముస్లిం మత పెద్ద లతో సమావేశం నిర్వహించారు. బక్రీద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాన్నారు.

పుట్టపర్తి టౌన్: కేశాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం జరిగింది. టెన్త్‌లో మెదటి. ద్వితీయ, తృతీయ స్థానం పొందిన ప్రణీత, దీపిక, భువనచంద్రారెడ్డికి మెమెంటో, ప్రశంసాపత్రాలను సర్పంచ్ నరేంద్రరెడ్డి అందజేశారు. హెచ్‌ఎం రియాజ్, స్కూల్ కమిటీ చైర్మన్ పోతన్న పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాల ఎదుట ధర్నా

ధర్మవరం: రేగాటిపల్లి రోడ్డులోనున్న జీవానంద పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ ఆర్‌యుఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిక్కిలి మహేష్ మంగళవారం ధర్నా చేశారు. పుస్తకాలు, యూనిఫారం, ఫీజుల పేరిట వేలాది రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు.

30న కౌన్సిల్ సమావేశం

ధర్మవరం అర్బన్: ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఈనెల 30న కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి మంగళవారం తెలిపారు.

రోడ్డు పనుల పరిశీలన

ధర్మవరం: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చొరవతో రేగాటిపల్లి రోడ్డుకు మహర్దశ వచ్చింది. పట్టణంలోని 29వ వార్డు సుందరయ్యనగర్ రేగాటిపల్లి రైల్వే గేట్ నుంచి రేగాటిపల్లి మీదుగా హైవే వరకు పంచాయతీరాజ్ నిధులతో 9 కిలోమీటర్ల మేర చేపట్టిన తారురోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయి. వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత, వార్డు ఇన్‌చార్జ్ బాలిరెడ్డి మంగళవారం రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు.

సంక్షేమ పథకాలపై సంతృప్తి

కదిరి అర్బన్: మండల పరిధిలోని కాళసముద్రం, నడింపల్లి గ్రామాల్లోని మసీదుల్లో మంగళవారం వక్ఫ్‌బోర్డు జిల్లా అధ్యక్షుడు మొగల్ నూరుల్లా ఆధ్వర్యంలో 'హర్ దిల్ మే వైఎస్సార్ హై హమ్ జగన్ సాత్ హై' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమామ్‌లు, మౌజన్‌లు, మసీదు కమిటీ సభ్యులు, ముస్లింలతో సమావేశం నిర్వహించారు. మసీదు నిర్వహణ, ఇమామ్, మౌజన్‌ల గౌరవవేతనంపై చర్చించారు. మసీదుకు నీరు, విద్యుత్ సమస్యలపై ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో ముస్లింలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గయాజుద్దీన్, ఎహసాన్, మహబూబ్‌భాషా,బావ, ఫక్రోద్దీన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

తనకల్లు: ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటిలో విశ్రాంతి పొందుతున్న పరాకు వాండ్లపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ వార్డు మెంబర్ వెంకటరమణను ఎమ్మెల్యే సిద్దారెడ్డి మంగళవారం పరామర్శించారు. మధుసూధన్‌రెడ్డి, రామ్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన పంచాయతీ రాజ్ జోనల్ ఇన్‌చార్జ్

నల్లచెరువు: పంచాయతీ రాజ్ జోనల్ ఇన్‌చార్జ్ రమణారెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబును తన కార్యాలయంలోమర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యేలు డాక్టర్ పీవీ సిద్దారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శంకర్ నారాయణను మర్యాద పూర్వకంగా కలిసి పంచాయితీ రాజ్ అనుబంధ విభాగాల కమిటీ నియామకాల గురించి చర్చించారు.

అమ్మఒడి, ఆణిముత్యాలకు ఆహ్వానం

పుట్టపర్తి: బుక్కపట్నంలో సోమవారం నిర్వహించనున్న అమ్మఒడి, జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని ఆహ్వానించినట్లు డీఈఓ రంగస్వామి తెలిపారు. జిల్లా వైఎస్సార్‌టీఎఫ్ నేత రమణారెడ్డి, జిల్లా పరీక్షల నిర్వహణ విభాగం కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఎంఈఓలు ప్రసాద్, జయచంద్రతో కలిసి మంగళవారం ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానించనట్లు తెలిపారు.

వాహనాల తనిఖీ

రామగిరి: ఎస్‌ఐ జనార్దన్‌నాయుడు మంగళవారం మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేశారు. రికార్డులు లేని వాహనదారులకు అపరాధ రుసుం విధించారు.

పోస్టర్లు విడుదల

కనగానపల్లి: రైతాంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 30న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమం పై ఏపీ రైతు సంఘం నాయకులు మంగళవారం ప్రచార పోస్టర్లు విడుదల చేశారు. జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి కదిరప్ప పాల్గొన్నారు.

భూములు అమ్మనివ్వలేదని ధర్నా

గాండ్లపెంట: వారసత్వంగా తమకు సంక్రమించిన భూములను ఎవరూ కొనుగోలుచేయకుండా కొందరు బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ గాండ్లపెంట గ్రామానికి చెందిన ఫర్జానా, ఇమాంహుసేన్‌లు బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామాల కేశవరెడ్డి, మండల అధ్యక్షుడు ఆనంద్ మద్దతు తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.

హమాలీ ఆత్మహత్యాయత్నం

ధర్మవరం అర్బన్: అనారోగ్య సమస్యలతో పట్టణంలోని సత్యసాయినగర్‌కు చెందిన హమాలి గోపాల్ మంగళవారం మద్యంలోకి పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆయన్ను అనంతపురం ఆసుపత్రికి తరలించినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

మెనూ ప్రకారం అందని భోజనం

ఎన్పీకుంట: స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో మెను సక్రమంగా అందడం లేదంటూ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. రాగి జావా, గుడ్డు, చిక్కీ ఇంతవరకు తమకు ఇవ్వలేదని, మంగళవారం సాయంత్రం మెను ప్రకారం చికెన్ పెట్టాల్సి ఉన్నా రసం, అన్నం పెట్టారని, ఆదివారం ఉదయం పూరీ, చికెన్ పెట్టాల్సి ఉంటే రాగి సంగటి పెట్టారని తెలిపారు. అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి బాలాజీని వివరణ కోరగా విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

నగదు ప్రోత్సాహకాలు



నగదు అందజేస్తున్న దాతలు

కనగానపల్లి: టెన్త్‌లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు ధర్మవరానికి చెందిన సిద్ధానాథం సత్యనారాయణ కుటుంబ సభ్యులు మంగళవారం నగదు బహుమతులు అందజేసినట్లు హెచ్‌ఎం లక్ష్మిదేవి తెలిపారు. గోపిచంద్‌కు రూ.5 వేలు, చరిత, శ్రీదేవిలకు రూ.3 వేల చొప్పున దాతల తరపున ఉపాధ్యాయుడు అబ్బాస్ అందజేశారు.

పుట్టపర్తి టౌన్: కేశాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం జరిగింది. టెన్త్‌లో మెదటి. ద్వితీయ, తృతీయ స్థానం పొందిన ప్రణీత, దీపిక, భువనచంద్రారెడ్డికి మెమెంటో, ప్రశంసాపత్రాలను సర్పంచ్ నరేంద్రరెడ్డి అందజేశారు. హెచ్‌ఎం రియాజ్, స్కూల్ కమిటీ చైర్మన్ పోతన్న పాల్గొన్నారు.